



◆అంబరం తాకిన సంబురం
◆విజయ ఇంజనీరింగ్ కాలేజీలో వేడుకలా ఫేర్వెల్ పార్టీ..
◆బీ టెక్ నాలుగో సంవత్సరం విద్యార్థుల ఫేర్‌వెల్ డేకు విశేష స్పందన
◆ముఖ్య అతిథులుగా స్టూడెంట్ ట్రైబ్‌కు చెందిన శ్రీచరణ్ లక్కరాజు
◆ప్రత్యేక ఆకర్షణగా లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ శ్రీ మోహ్నిష్ ఎర్ర, మై క్యాప్ ఇన్వెస్ట్‌మెంట్స్ డైరెక్టర్ శ్రీకవిత పారుపల్లి ఎర్ర
◆అలరించిన ప్రత్యేక కార్యక్రమాలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

## ప్లేస్ మెంట్ డ్రైవ్‌గా మారిన ఫేర్వెల్ పార్టీ...

# విజయ ఇంజనీరింగ్ కళాశాల

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సరైన దిక్సూచీ

తెలంగాణ రాష్ట్రంలోనే కాక యావత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఇంజనీరింగ్ విద్యావ్యవస్థలో ఒక ప్రత్యేక చరిత్ర కలిగిన విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల చక్కని ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ తన ప్రస్థానాన్ని మరింత ముందుకు నడిపిస్తోందని పలువురు ప్రముఖులు అన్నారు. సోమవారం విజయ ఇంజనీరింగ్ కాలేజీలో బీ టెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ పార్టీ ఏకంగా ప్లేస్ మెంట్ డ్రైవ్ గా మారడమే ఇందుకు చక్కని ఉదాహరణ అని పలువురు విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సంతోషంగా ఫేర్‌వెల్ పార్టీకని వచ్చిన విద్యార్థులకు ఏకంగా ప్లేస్ మెంట్ దొరకడంతో ఇక ఆ విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. అందుకే చదివితే విజయ ఇంజనీరింగ్ కాలేజీలోనే చదవాలని విద్యార్థులే సగర్వంగా ప్రకటించి తమ ఫేర్ వెల్ పార్టీని మరింత ఆనందంగా జరుపుకుని ఒకరికొకరు ఆనందాలను పంచుకున్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ ఆనందకరమైన వేడుకకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

ఖమ్మం స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాలలో బీ టెక్ నాలుగో సంవత్సరం విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖ కంపెనీల సీఈఓలు మరియు పెట్టుబడిదారులు అయిన స్టూడెంట్ ట్రైబ్ కు చెందిన శ్రీ చరణ్ లక్కరాజు, లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్( ఎల్ ఐఓ) మోహ్నిష్ ఎర్ర, మైక్యాప్ ఇన్వెస్ట్మెంట్స్ డైరెక్టర్ శ్రీకవిత పారుపల్లి ఎర్ర హాజరయ్యారు. శ్రీ చరణ్ లక్కరాజు ఫోర్బ్స్ 30 అండర్ 30 అవార్డు గ్రహీత, తను సుమారుగా 6 లక్షల 50 వేల మంది స్టూడెంట్స్ తో స్టూడెంట్ ట్రైబ్ అనే కమ్యూనిటీ ని విజయవంతంగా నడిపిస్తున్నారు.

శ్రీ చరణ్ లక్కరాజు అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పిన ముగ్గురు విద్యార్థులకు ఆన్ ది స్పాట్ ఇంటర్న్షిప్ ఆఫర్ చేయటం జరిగింది.

హైదరాబాద్ వద్దు ఖమ్మం యే ముద్దు అంటూ





ఉత్సాహంగా కార్యక్రమం కొనసాగింది. రాష్ట్రీయ గౌరవ్ అవార్డులు 2023లో తెలంగాణ ప్రభుత్వం నుండి యంగ్ ఇన్వెస్టర్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గ్రహీత, బిగ్ బ్యాంగ్ బూమ్ సొల్యూషన్స్ మరియు వైట్స్పేస్ ఆల్ఫా వంటి అనేక ప్రముఖ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన మోహ్నిష్ ఎర్ర మాట్లాడుతూ.. ఉద్యోగాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో విద్యార్థులకు అవగాహనా కలిపించారు. అతను పెట్టుబడిపెట్టిన ప్రముఖస్టార్టప్ల తో ఇంటర్వ్యూకోసం కొంత మంది విద్యార్థులను షార్ట్ లిస్ట్ చేశాడు. ఆయన విజయ విద్యార్థుల కోసం ఏఐ రంగం లో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్లకు దరకాస్తు చేసుకొనేందుకు ఒక వేదికను అందించారు.

రాబోయేరోజుల్లో, వీఈసీ విద్యార్థులందరికీ ప్రోగ్రామింగ్ శిక్షణను మెరుగుపరచడానికి ఒక ఎంఓయూ ద్వారా చరణ్ వీఈసీకి మార్గదర్శకత్వం వహించబోతున్నారు. శ్రీకవిత మరియు మోహ్నిష్ మేనేజ్ మెంట్ బృందం లో చేరారు. మెరుగైన ప్లేస్ మెంట్ పలితాలకోసం వీఈసీ విద్యార్థులకు మార్గదర్శకత్వం చేయడం ప్రారంభించారు. ఇది వీఈసీ లోవారినాయకత్వ ప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, కళాశాల వైస్ చైర్పర్సన్ పి. విజయలక్ష్మి ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫరీద్ బాబా, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

### ఆధునిక విద్యావ్యవస్థకు దేవాలయం విజయ ఇంజనీరింగ్ కాలేజీ...

ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్ సారధ్యంలో వేలాది మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి తమ విద్యార్థులను వివిధ దేశాల్లోని ఖండాంతరాలకు పంపిన ఘనమైన చరిత్ర కలిగిన విజయ ఇంజనీరింగ్ కాలేజీ తన ప్రస్థానంలో ఆధునిక విద్యావ్యవస్థకు, నేటి తరం విద్యాప్రమాణాలకు ఒక్క దిక్సూచీలా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాంకేతిక విద్యను అందిస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా, సాంకేతిక విద్యావ్యస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత వేగవంతమైన మార్పులను విజయ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు తక్షణమే అందిస్తూ విద్యార్థులను పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలుపుతున్న విజయ ఇంజనీరింగ్ కాలేజీకి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఫేర్‌వెల్ పార్టీని సైతం ప్లేస్‌మెంట్ డ్రైవ్ మారడంతో ఇక ఆ విద్యార్థుల కండ్లల్లో ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. అందుకే విజయ ఇంజనీరింగ్ కాలేజీ అద్భుతమైన విజయాలకు దిక్సూచీ అని విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేయడం గొప్పవిషయం.